నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

వచ్చే రెండ్రోజులు భారీ వర్షాలు

వేగంగా కదులుతున్న నైరుతి

బంగాళాఖాతంలో ఆవర్తనం

రాష్ట్రంలోని 19 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ›11

నల్లమలలో నిశ్శబ్ద నరమేధం!

రెండేండ్లలో 770 మంది చెంచుల మృత్యువాత! ›2

శనివారం SATURDAY 17.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 342 ‖ వెల (Price) రూ.6.50

పంచమి

శనివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-42. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి పూర్తి. నక్షత్రం: పూర్వాషాఢ సాయంత్రం 5-43 వరకు. వర్జ్యం: రాత్రి 2-05 నుంచి రాత్రి 3-46 వరకు. రాహుకాలం: ఉదయం 8-58 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-44 నుంచి ఉదయం 7-24 వరకు. అమృతకాలం: పగలు 12-36 నుంచి పగలు 2-18 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మొత్తం దేశం, సైన్యం.. ప్రధాని మోదీ కాళ్ల మీద పడ్డయ్!

ఆపరేషన్ సిందూర్‌పై మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు

సుప్రీంకోర్టు హెచ్చరించినా మారని బీజేపీ నేతల తీరు!

సోఫియా ఖురేషీపై మరో నేత అనుచిత వ్యాఖ్యలు

భారత సైన్యాన్ని అవమానించడమే నంటూ విమర్శల వెల్లువ

భోపాల్, లక్నో, మే 16: సైన్యాన్ని, యుద్ధాన్ని, దేశ భక్తిని రాజకీయాలకు ముడి పెడితే దాని విపరీణామాలు, పర్యవసానాలు ఎంత తీవ్రంగా ఉంటాయో బీజేపీ వ్యవహార శైలి తెలుపుతున్నది. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైనికులపైనా, ఆ ఆపరేషన్ గురించి మీడియాకు వెల్లడించిన అధికారుల పైనా కమలం పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అనుచితంగా ఉంటున్నాయి. దీనిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినా ఆ నాయకుల తీరు మారడం లేదు! ఇటీవల మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా భారత సైన్యాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు జగదీశ్ దేవ్డా ఆపరేషన్ సిందూర్‌పై చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. శుక్రవారం జబల్‌పూర్‌లో సివిల్ డిఫెన్స్ వలంటీర్లకు సంబంధించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దేవ్డా మాట్లాడుతూ... యావద్దేశం, ›7వ పేజీలో

ప్రత్యేక పార్లమెంట్ సమావేశానికి కేంద్రం విముఖత? ›7

కాల్పుల విరమణకు రేపటితో ముగింపు

పాక్ మంత్రి ఇషాక్ దార్

10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసం

కశ్మీర్‌లో పాక్ దాడుల ఫలితం

మంత్రుల సర్కారు

ఒకవైపు రాష్ట్ర మంత్రివర్గంలో 'కమీషన్లు', 'పైసల పంచాయితీ'ల రచ్చ నడుస్తుంటే.. మరోవైపు రాష్ట్ర ఖజానా చిక్కి శల్యమవుతున్నది. పైసలు ఇవ్వకుంటే ఫైళ్లు కదలడం లేదని, పనులు జరగడం లేదని పలువురు కాంగ్రెస్ నేతలే బాహాటంగా విమర్శిస్తుండటం వాస్తవ స్థితికి అద్దంపడుతున్నది. 'ఈ అనధికార కప్పం కట్టలేము మహాప్రభో' అంటూ కాంట్రాక్టర్లు గతంలో సచివాలయంలోనే ధర్నాకు దిగారు. తాజాగా రాష్ట్రానికి చెందిన బిల్డర్లు ఏకంగా రాహుల్‌గాంధీని కలిసి ఆర్-ట్యాక్స్ నుంచి కాపాడాలని మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సగం మందికిపైగా మంత్రులు ఈ తరహా కమీషన్ల ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో ప్రభుత్వ రాబడి ఏడాదికేడాది పడిపోతుండటం గమనార్హం.

కమీషన్లు ఫుల్.. ఖజానా డల్

మంత్రులు డబ్బులు తీసుకొని ఫైళ్లు క్లియర్ చేస్తారు

అటవీశాఖ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ అవినీతిని మంత్రి నిర్ధారించారంటున్న విశ్లేషకులు

ఇప్పటికే మెజార్టీ మంత్రులపై 'కమీషన్ల' ఆరోపణలు

గతంలో సచివాలయంలోనే ధర్నాకు దిగిన కాంట్రాక్టర్లు

'ఆర్-ట్యాక్స్'పై రాహుల్‌కు ఇటీవల రియల్టర్ల ఫిర్యాదు

రాష్ట్రంలో 'ఆర్ఆర్ ట్యాక్స్' అని గతంలో ప్రధాని ఆరోపణ

30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే

కొండా సురేఖ వ్యాఖ్యలపై అధికార పార్టీలో అంతర్మథనం

రాష్ట్రంలో నడుస్తున్నది కమీషన్ సర్కారు

కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లు బయటపెట్టాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

నేను మంత్రిని కాబట్టి నా దగ్గరికి కొన్ని కంపెనీలకు సంబంధించిన ఫైళ్లు క్లియరెన్స్ కోసం వస్తాయి. మామూలుగా మంత్రుల వద్దకు అలాంటి ఫైళ్లు వచ్చినప్పుడు డబ్బులు తీసుకొని క్లియర్ చేస్తారు. కానీ.. నాకు నయాపైసా ఇవ్వాల్సిన పని లేదు. మీరు సమాజ సేవ చేయండి. మా స్కూల్ ఒకటి డెవలప్ చేయండి, మీ పేరు గుర్తుండి పోతుంది అని అన్నాను.

-గురువారం వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ మే 16 (నమస్తే తెలంగాణ): ఓవైపు కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంటే.. మరోవైపు కమీషన్లతో మంత్రులు జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గురువారం చేసిన వ్యాఖ్యలు ఇదే విషయాన్ని నిర్ధారించేలా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వరంగల్‌లో ఓ కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ ›6వ పేజీలో



- గత ఆర్థిక సంవత్సరంలో పడిపోయిన రాష్ట్ర ఆదాయం
- ప్రభుత్వ బడ్జెట్ అంచనాల్లో వచ్చింది మూడోవంతే
- 2.21 లక్షల కోట్లు అంచనా.. వచ్చింది 1.67 లక్షల కోట్లు
- కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం.. తగ్గిన జీఎస్టీ వసూళ్లు
- సగానికిపైగా పడిపోయిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల రాబడి
- 2023-24తో పోల్చితే రూ.1,285 కోట్ల రాబడి తగ్గుదల
- 'కొవిడ్'ను మినహాయిస్తే రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి
- కాగ్‌కు సమర్పించిన వార్షిక నివేదికలో సర్కారు వెల్లడి

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధ, అసమర్థ విధానాలతో ఆర్థికంగా రాష్ట్రం పతనం అవుతున్నది. తెలంగాణ ఏర్పడినది మొదలు ఏటేటా మెరుగైన ఆదాయం సాధించి కళకళలాడిన ఖజానా.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక కళతప్పడం మొదలైంది. ఒకప్పుడు కరోనా విపత్తుతో రాష్ట్ర ఆదాయ వృద్ధి పడిపోగా.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనతో మరోసారి కష్టకాలం దాపురించింది. ఈ విషయాలు ఎవరో చెప్పడం కాదు.. రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కాగ్‌కు సమర్పించిన వివరాలను పరిశీలిస్తే స్పష్టమవుతుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వం శుక్రవారం కాగ్‌కు సమర్పించింది. దీనిప్రకారం 'కొవిడ్' కాలాన్ని మినహాయిస్తే ఆదాయ వృద్ధిలో ›6వ పేజీలో

యథేచ్ఛగా కల్తీ విత్తనాలు

నాణ్యమైన విత్తనాలు రైతుకు అందట్లేదు

విత్తన తయారీలో కంపెనీల ఇష్టారాజ్యం

నకిలీ విత్తనాలతో మునిగిన ములుగు రైతు

రాష్ట్రానికి ప్రత్యేక విత్తన చట్టం అవసరం

తెలంగాణ వ్యవసాయ కమిషన్ వెల్లడి

రాష్ట్రంలో పరిస్థితికి అద్దంపట్టిన నివేదిక

హైదరాబాద్,మే 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కల్తీ విత్తనాలు రాజ్యమేలుతున్నాయని స్వయంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ తెలిపింది. రైతులకు నాణ్యమైన విత్తనం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. వ్యవసాయ సమస్యలపై ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన వ్యవసాయ కమిషన్ సమగ్ర నివేదికను రూపొందించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యంలో రైతు కమిషన్ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ›11వ పేజీలో

ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ సమరశంఖం

హైదరాబాద్ మే 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ దృష్టిసారించింది. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించింది. ఉద్యోగుల ఆశంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని భావిస్తున్నది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించే దిశగా ఒత్తిడి పెంచేందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని సిద్ధం చేయనున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం చర్చించారు. కోకాపేటలోని హరీశ్‌రావు నివాసానికి కేటీఆర్ వెళ్లి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఒకటీ రెండు రోజుల్లో మరికొందరు నేతలతో వారు భేటీ కానున్నట్టు తెలిసింది.

ఎన్నారైలపై 'ట్రంప్' బాదుడు!

స్వదేశానికి పంపే నగదుపై 5 శాతం ట్యాక్స్‌కు ప్రతిపాదన

అమెరికా పౌరసత్వం లేనివారిపై పన్ను విధింపునకు నిర్ణయం ›7

మూసీ హద్దులు నిర్ధారించాలి

గరిష్ఠ ప్రవాహ స్థాయిని గుర్తించాలి

నాలాలు, కల్వర్టులు బాగు చేయాలి

పలు శాఖల అధికారుల నుంచి సూచనలు వచ్చాయన్న హైడ్రా ›3

దళిత ద్రోహి కాంగ్రెస్

నీ పార్టీ దుర్మార్గపు చరిత్ర తెలుసుకో రేవంత్!

మహేశ్‌కుమార్‌ను పీసీసీ అధ్యక్షుడిని చేసే ముందు మిగతా పార్టీలను అడిగారా?

ఆ పదవి దళితుడికి ఎందుకివ్వలేదు?

నిత్యం రాహుల్‌గాంధీ భజనే తప్ప ఖర్గేను ప్రధానమంత్రిని చేయాలని ఎన్నడైనా కోరావా?

46 ఏండ్లు గాంధీలే కాంగ్రెస్‌కు అధ్యక్షులు.. మరి నీ పార్టీలో సామాజిక న్యాయమెక్కడ?

సీఎంపై మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్

"దళితులకు కాంగ్రెస్ ఏనాడూ పదవులు ఇవ్వలేదు. 1985 నుంచి ఇప్పటివరకు పార్టీలో ఎంతమంది దళితులకు పదవులు ఇచ్చారో చెప్పాలి. 98 మంది అధ్యక్షుల్లో నలుగురు కూడా దళితులు లేరు. 46 ఏండ్లపాటు కాంగ్రెస్ పార్టీకి గాంధీలే అధ్యక్షులుగా కొనసాగారు. -కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, మే 16 (నమస్తే తెలంగాణ): దళితుల విషయంలో కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తున్నదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. శుక్రవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పగ్గాలను దళితుడికి ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దళితుల జపం చేస్తున్న రేవంత్‌రెడ్డి.. పార్టీ అధ్యక్షుడు ఖర్గేను ప్రధానిని చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. 'రాహుల్ నాయకత్వంలో పనిచేస్తున్నామని చెప్పడం తప్ప ఏనాడైనా ఖర్గే గురించి ప్రస్తావించారా? రాహుల్ చెప్తేనే కులగణన చేశామని అంటున్నారు తప్పితే, ఖర్గే చెప్తే చేశామని ఎన్నడైనా అన్నారా?' అని నిలదీశారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దేశవ్యాప్తంగా కులగణన ఎందుకు చేయలేకపోయిందని ప్రశ్నించారు. దళితులకు కాంగ్రెస్ ›5వ పేజీలో

సున్నపు గనుల లీజుపై చేతులెత్తేసిన కేంద్రం!

- అవకతవకలపై పీఎంవోకు సామాజిక కార్యకర్త ఫిర్యాదు
- మూడు నెలల తర్వాత స్పందించిన కేంద్ర గనుల శాఖ ›6
- ఫిర్యాదును రాష్ట్ర మైనింగ్‌శాఖకు పంపుతున్నట్టు రిప్లయ్
- సూర్యాపేట గనుల్లో ఎంఎండీఆర్ చట్టానికి సున్నం!
- అటవీశాఖ ఎన్‌వోసీ లేకుండానే గనుల ఈ-వేలం